క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

తిరుమలగిరి : ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మన ఇసుక వాహనం పథకానికి సంబంధించి ట్రాక్టర్ యజమానులు తమ ట్రాక్టర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తిరుమలగిరి తహసీల్దార్ హరిప్రసాద్ కోరారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూతన ఇసుక విధానంపై ట్రాక్టర్ల యజమానులకు అవగాహన కల్పించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి పేర్లను క్రమ సంఖ్య ప్రకారం రికార్డు చేయనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పత్రాలు, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు, యజమాని బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డు, ఇన్సూరెన్సు కాగితాలు, పొల్యూషన్ సర్టిఫికెట్లు సమర్పించాలని కోరారు.

మృతురాలికి ఎమ్మెల్యే నివాళి



ప్రగతినగర్‌లో మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్

నాగారం : ఈటూరు గ్రామ ఆవాసం ప్రగతినగర్‌కు చెందిన గంట గీతారెడ్డి సోమవారం విద్యుదాఘాతంతో మృతిచెందింది. మృతురాలి భౌతిక కాయాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్దన్, ఆకుల బుచ్చిబాబు, తొడుసు లింగయ్య, మూల అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కూరి రమేష్ మాతృమూర్తి కట్కూరి లక్ష్మమ్మ ఆదివారం రాత్రి మృతిచెందింది. మృతురాలి పార్థివ దేహాన్ని సోమవారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం కమిషన్ సభ్యుడు సంకెపల్లి సుధీర్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం పంపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు ఎండీ.ఖలీమ్‌పాషా, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, మొగుళ్ల జితేందర్, మూల రమేష్‌రెడ్డి, గాదరబోయిన లింగయ్య, పసునూరి శ్రీనివాస్, కొంపెల్లి విష్ణుగౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



మద్దిరాలలో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న మధుసూదన్, తదితరులు

మద్దిరాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు రమావత్ రమేష్ ఇటీవల టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. దీంతో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వడ్లాణం మధుసూదన్ ఆధ్వర్యంలో సోమవారం పలువురు ఆయనను శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాల్యాల నర్సయ్య, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ బీఎస్ ముదిరాజ్, భూతం వీరమల్లు, మాల్యాల రాంమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక



శంకర్‌రెడ్డి



సత్తెయ్య

నూతనకల్ : నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్తెయ్య రెండోసారి జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. గత మూడు రోజుల నుంచి సూర్యాపేటలో నిర్వహించిన సీపీఎం జిల్లా 3వ మహాసభల్లో వీరిని జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయడంతోపాటు పార్టీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

ట్యూషన్ ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

చివ్వెంల : బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇవ్వాల్సిన ట్యూషన్ ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా బకాయిలు చెల్లించకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వినయ్, అనిల్, శ్రీను, వంశీ, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వినోద్ కుమార్

పంట వ్యర్థాలు.. భూమికి పోషకాలు



వాల్యతండాలో పంట వ్యర్థాలను కాల్చిన పొలం

- వ్యర్థాలను వ్యవసాయ భూముల్లో కలియదున్నితే నేలకు సారం

చివ్వెంల : సంప్రదాయ వ్యవసాయం తగ్గడంతోపాటు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరుగుతోంది. ఈ క్రమంలో పంట వ్యర్థాలను వ్యవసాయ భూముల్లోనే కాలుస్తున్నారు. దీంతో భూసారం తగ్గుతోంది. గతంలో పంట వ్యర్థాలను పశుగ్రాసంగా ఉపయోగించేవారు. పశువుల పేడను తిరిగి పొలాలకు ఎరువుగా ఉపయోగించి నేలసారం పెంపొందించుకునేవారు. కానీ సంప్రదాయం నుంచి యాంత్రీకరణ వైపు రైతులు ఆసక్తి చూపడంతో పశువులు తగ్గి యంత్రాలు పెరిగాయి. పశుగ్రాసం అవసరం తగ్గడంతో పంట వ్యర్థాలను నేలలో కాల్చి నేల సారాన్ని రైతులు తమ చేతులతో నాశనం చేసుకుంటున్నారు.

కాల్చివేతతో నష్టాలు..

పంట కోత సమయంలో హార్వేస్టర్లను ఉపయోగిస్తుండడంతో నేలలోనే గడ్డి, వరి కొయ్యలు వంటి వ్యర్థాలు మిగులిపోతున్నాయి. కంది, పత్తి పంటల వ్యర్థాలను కూడా రైతులు వ్యవసాయ భూముల్లోనే కాల్చివేస్తున్నారు. దీంతో భూసారం తగ్గుతోంది. పంట క్షేత్రాల్లో వ్యర్థాలను కాలిస్తే నేల పైపొరలోని మేలు చేసే సూక్ష్మజీవులతోపాటు, జింక్, కాపర్, మాంగనీస్, కర్బనం, నత్రజని, సల్ఫర్ వంటి పోషకాలు నశిస్తాయని శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు అంటున్నారు. అంతేకాకుండా పర్యావరణానికి హాని కలిగించే వాయువులు వెలువడతాయని తెలుపుతున్నారు.

పంట అవశేషాలతో ప్రయోజనాలు..

పంట వ్యర్థాలను నేలలోనే కలిసిపోయేలా దున్నడంతో భూసారాన్ని పెంచుకోవచ్చు. పంట అవశేషాలను వివిధ రకాల జీవుల సమ్మేళనంతో కంపోస్టింగ్ పద్ధతిలో వాడుకోవడంతో భూసారం పెరుగుతోంది. భూముల్లో నీరు నిలిచే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకోవచ్చు.

భూసారం తగ్గుతుంది

రైతులు పంట అవశేషాలను కాల్చడం మంచి పద్ధతి కాదు. పంట వ్యర్థాలను కాల్చి వేయడంతో భూసారం తగ్గుతుంది. నేల పైపొరలోని మేలు చేసే సూక్ష్మపోషకాలు నశిస్తాయి. పర్యావరణానికి హానిచేసే వాయువులు విడుదలవుతాయి. పంట వ్యర్థాలను కలియదున్నడం, డీకంపోజ్ చేసి ఉపయోగించడం ద్వారా భూసారం పెంచుకోవచ్చు.

– బి.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి

పంట భూముల్లో వరి కొయ్యలను కాల్చొద్దు

పెన్‌పహాడ్ : యంత్రాలతో వరి కోతలు ముగిసిన వెంటనే రైతులు కొయ్యలను కాల్చివేస్తున్నారని, దీంతో నేల సారం తగ్గుతుందని మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు అన్నారు. గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా సోమవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టకుండా కలియదున్నాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మి, బొర్రమ్మ, రాములు, విద్యార్థినులు సీహెచ్ ఐశ్వర్య, కె. అక్షయ, ఎం. అక్షిత, వి. అమూల్య, ఎల్. భావణ, కె. భవాని, భవ్య, దీక్షిత, దీప్తి, ప్రియ తదితరులు పాల్గొన్నారు.



దూపహాడ్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

మంత్రికి కాంగ్రెస్ నాయకుల స్వాగతం

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సోమవారం సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలబొకే, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చకిలం రాజేశ్వర్‌రావు, కక్కిరేణి శ్రీనివాస్, బైరు శైలేందర్‌గౌడ్, బాలుగౌడ్, అంజద్అలీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి స్వాగతం పలుకుతున్న నాయకులు

ఓరుగంటి మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం



సత్యనారాయణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తుంగతుర్తి : తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు, తుంగతుర్తి ఆర్యవైశ్య సంఘం నాయకుడు ఓరుగంటి సత్యనారాయణ (71) అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ సంకినేని స్వరూపరవీందర్‌రావు, మాజీ ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, మాజీ జెడ్పీటీసీ తాటి విజయమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, సీపీఎం నాయకుడు బుర్ర శ్రీనివాస్ తదితరులు సోమవారం మృతుడి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ఆవుల సతీష్ మాతృమూర్తి ఆవుల వీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి చిత్రపటానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, సంకెపల్లి రఘునందర్‌రెడ్డి, కొమ్మినేని సతీష్, ఎర్ర నరేష్, కూరం వెంకన్న, దోమల బాలమల్లు, యారాల రాంరెడ్డి, లాజర్, నాతి మహేష్, మల్లయ్య, తరాల అంజి, ఎస్‌కే. నాగుల్‌మీరా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా డేటా నమోదు

ఆత్మకూర్(ఎస్) : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఆత్మకూరు మండల వ్యాప్తంగా 16,886 కుటుంబాలను సర్వే ద్వారా గుర్తించారు. అయితే ప్రస్తుతం సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 11,800 పైగా సర్వే ఫాంలను నమోదు చేసినట్లు అధికారులు తెలుపుతున్నారు. మరో రెండు మూడు రోజుల్లో మొత్తం డేటా ఎంట్రీ పూర్తి చేయనున్నట్లు పేర్కొంటున్నారు.

భగవత్ గీత కంఠస్థ పోటీల్లో ప్రతిభ



పెద నెమిల విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

నూతనకల్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన భగవత్ గీత కంఠస్థ పోటీల్లో పెద నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివయ్య మాట్లాడారు. జిల్లా స్థాయి కంఠస్థ పోటీల్లో పాఠశాల తరఫున పాల్గొన్న వల్లమల్ల అనన్య, మేనలక్ష్మి, మన్నెం సింధూజలు ఉత్తమ ప్రతిభ కనబర్చి రెండో స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. కంఠస్థ పోటీలకు అన్ని రకాలుగా శిక్షణ అందించిన తెలుగు ఉపాధ్యాయురాలు ప్రశాంతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. హరికృష్ణ, చవగాని వెంకయ్య, ఉమారాణి, సువర్ణలక్ష్మి, సుల్తానా, సుధీర్‌కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, తదితరులు

చివ్వెంల : ఖాసీంపేట గ్రామంలోని బెతెస్థ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం 100 మంది వితంతు మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్, హైదరాబాద్‌కు చెందిన అంతర్జాతీయ ప్రసంగికులు బిషప్ ఎం.జాషువా, ఎస్తేర్. తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రేవ ఇరుగు శాంసన్, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రేవ ఇంజమూరి, వి.యేషయా, ఏలియా రాజు, యల్క ప్రభాకర్, క్రిస్టోఫర్, జాన్ ప్రకాశ్, గుంటూరు బాబు, రూబెన్, కిరణ్‌బాబు, పల్లూరి బోయాజ్, సామేల్, యేసు పాదం, బాబు, మామిడి ఉపేందర్, మీసాల తీతు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు

తిరుమలగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తిరుమలగిరి మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో సోమవారం మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొడుగు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి పోరెండ్ల వెంకన్న, కోశాధికారి ఆర్.సోమేష్, ఉపాధ్యక్షుడు పి.రాజీవ్, మహిళా అధ్యక్షురాలు వాణి, కె.సత్యనారాయణ, సీహెచ్.నరేష్, పి.శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

వన నర్సరీ పనులను ప్రారంభించాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ

అర్వపల్లి : తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా వన నర్సరీల పనులను వెంటనే ప్రారంభించాలని ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి, ఎంపీఓ టి.గోపి కోరారు. మండల పరిధిలోని రామన్నగూడెం, ఉయ్యాలవాడ, కుంచమర్తి, అడివెంల గ్రామాల్లో వననర్సరీలను, పాఠశాలలను సోమవారం పరిశీలించారు. నర్సరీలలో మట్టిని జల్లెడ పట్టి సంచులు నింపాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చిప్పలపెల్లి ధర్మయ్య, టీచర్లు దీపిక, నాగమణి, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు మల్లయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మద్దిరాల : మద్దిరాల నూతన మండలంగా ఏర్పడి 10 సంవత్సరాలు దాటినా ఇంత వరకు ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు కాలేదు. దీంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, మహిళా సామాఖ్య కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఎంపీడీఓ కార్యాలయానికి ఎమ్మార్పీఎస్ భవనాన్ని కేటాయించారు. అదేవిధంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒకటే గదిగా ఉన్న గ్రంథాలయ భవాన్ని కేటాయించగా అది సరిపోక వైద్య సిబ్బందితోపాటు రోగులు ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయం నడిపిస్తున్న అద్దె భవనం మొదటి అంతస్తులో ఉండడంతో ఆ కార్యాలయానికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా సొంత భవనాలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సొంత భవనాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



అద్దె భవనంలోని తహసీల్దార్ కార్యాలయానికి దివ్యాంగురాలిని ఎత్తుకెళ్తున్న కుటుంబ సభ్యులు

ఎస్టీఓ కార్యాలయం ప్రారంభమయ్యేనా!

- నాలుగు సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోని నూతన భవనం
- శిథిలావస్థ భవనంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

తుంగతుర్తి : మండల కేంద్రంలో గత నాలుగు సంవత్సరాల క్రితం నిర్మించిన నూతన భవనం ప్రారంభానికి నోచుకోవడం లేదు. గత ప్రభుత్వం 2020లో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎస్టీఓ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.15లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో కాంట్రాక్టర్ భవనాన్ని నిర్మించి చివరికి నిధులు సరిపోలేదనే సాకుతో ఫ్లోరింగ్ చేయకుండా వదిలేశాడు. మరో రూ.2లక్షలు కేటాయిస్తే ఫ్లోరింగ్ చేసి అప్పగిస్తానని సంబంధిత కాంట్రాక్టర్ తెలిపారు. కానీ ప్రభుత్వం అదనపు నిధులు కేటాయించకపోవడంతో నాలుగు ఏళ్లుగా నూతన భవనం పనులు పూర్తిస్థాయిలో కాలేదు. ప్రభుత్వం మరో రెండు లక్షల రూపాయలు కేటాయిస్తే కార్యాలయ నూతన భవనంలో ఫ్లోరింగ్ పూర్తవుతుంది. దీంతో భవనం వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. కానీ ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు, అధికారులకు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.



తుంగతుర్తిలో ఎస్టీఓ కార్యాలయం కోసం నూతనంగా నిర్మించిన భవనం

శిథిలావస్థలో పాత భవనం..

తుంగతుర్తిలోని ఎస్టీఓ కార్యాలయ పాత భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. వర్షాలకు కురుస్తుండడంతో ఎస్టీఓ కార్యాలయంలో ఉన్న రికార్డులు తడిసిపోతున్నాయి. భవనం పై కప్పు పెచ్చులూడుతుండంతో ఎప్పుడు కూలుతుందోనని సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఈ భవనంలో కేవలం రెండు గదులు మాత్రమే ఉండడంతో సిబ్బంది కూర్చోవడానికి సైతం స్థలం సరిపోవడం లేదు. కార్యాలయంలో ఒకపక్క బీరువాలు, మరోపక్క రికార్డులకే స్థలం సరిపోతుంది. దీంతో ఎస్టీఓ సిబ్బందితో పాటు కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఎస్టీఓకు తుంగతుర్తి నియోజకవర్గంలోని తుంగతుర్తి, తిరుమలగిరి, నాగారం, అర్వపల్లి, నూతనకల్, మద్దిరాల మండలాల ఉద్యోగులు తమ వేతనాలు, పాఠశాలల బిల్లులు తదితర పనులపై వస్తుంటారు. కానీ ర్యాలయంలో సరైన మౌలిక వసతులు లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన భవనానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించాలని, వెంటనే భవనాన్ని ప్రారంభించాలని ఎస్టీఓ సిబ్బంది, ఆయా మండలాల ఉద్యోగులు కోరుతున్నారు.



తుంగతుర్తిలో శిథిలావస్థకు చేరిన ఎస్టీఓ కార్యాలయం పాత భవనం

పథకాన్ని అమలు చేయాలి

భానుపురి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు పెన్షన్ పథకం అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట వ్యవసాయ కార్మికులతో ధర్నా నిర్వహించిన అనంతరం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఎలాంటి ఆధారం లేదని, సంవత్సరం పొడవునా పనులు దొరకక పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కారింగుల వెంకన్న గులాం హుస్సేన్, పిడమర్తి లింగయ్య, రజాక్, రాయల రాజ్ కుమార్, శంకర్,ప్రసాద్, రమేష్, విజయ్, ఉపేందర్, మోహన్,జాన్ సుందర్, శ్రీను, సైదులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు ట్యాపింగ్ టెస్ట్



ట్యాపింగ్ టెస్ట్‌లో పాల్గొన్న గీత కార్మికులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో గీత కార్మికులకు నూతన సభ్యత్వాల కోసం సోమవారం తుంగతుర్తి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ట్యాపింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో 32మంది గీత కార్మికులు కొత్తగా పాల్గొని తాటిచెట్లు ఎక్కారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బద్దం యాదగిరిగౌడ్, ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి సాంబయ్య, ఎక్సైజ్ సిబ్బంది బాలాజీ, ఆంజనేయులు, కొండల్, గీత కార్మికులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నడిగూడెం : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మునగాల మండలం బరాఖత్‌గూడెం నుంచి కృష్ణానగర్, నడిగూడెం మీదుగా కాగితరామచంద్రాపురం వరకు రోడ్లు భవనాల శాఖ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు కాగిత రామచంద్రాపురంలో సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నడిగూడెం నుంచి అనంతగిరి మండలం శాంతినగర్ వరకు రూ.25 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు నడిగూడెంలో.. నడిగూడెం మండలం రత్నవరం నుంచి మునగాల మండలం ఆకుపాముల వరకు రూ.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు రత్నవరంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కాగితరామచంద్రాపురం, నడిగూడెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నడిగూడెం మండలంలో చేపట్టిన రహదారుల పనులను అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యవంతంగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన 1994 నుంచి నేటి వరకు కాగితరామచంద్రాపురం గ్రామంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీఓ సీహెచ్.సూర్యనారాయణ, ఆర్‌అండ్‌బీ శాఖ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈ సీతారా మయ్య, డీఈ పవన్‌కుమార్, జేఈ సత్యనారాయణ, రోడ్లు భవనాల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నడిగూడెంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పేదలకు సాయం చేయడంలోనే సంతృప్తి

హుజూర్‌నగర్ : పేదలకు సాయం అందించడంలోనే సంతృప్తి ఉంటుందని ఓపెన్ ఐస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీలక్ష్మీ థియేటర్, ఆంజనేయస్వామి ఆలయ ప్రాంతాల్లో గుడిసెలలో నివాసం ఉంటున్న 50 పేద కుటుంబాలకు రూ.10 వేల విలువైన దుప్పట్లను సోమవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. దుప్పట్ల పంపిణీకి సొసైటీ సభ్యులు సీఐ జాకీర్ హుస్సేన్ రూ.5వేలు, టీచర్ పల్నాటి కృష్ణారెడ్డి రూ.3 వేలు లెక్చరర్ గద్దదాసు నరేష్ రూ.2వేలలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సులువ చంద్రశేఖర్, పి.శివశంకర్, ఆర్.శ్రీనివాస్, వి.కృష్ణ, కె.సంపత్‌కుమార్, డి.రమేష్, పి.శ్రీకాంత్, సీహెచ్.రాంబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు అందజేస్తున్న ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం వృద్ధులు, మానసిక వికలాంగులకు మండల కేంద్రానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు తన మేనకోడలు జస్విక పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదానానికి అవసరమైన నిత్యావసర సరుకులతో పాటు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మేళ్లచెరువు మండలం వజినేపల్లి గ్రామానికి చెందిన రామిశెట్టి హరీష్– దీపక దంపతుల కుమారుడు దశరథ తేజ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కంటు శ్రీనివాస్, కరుణాకర్, మమత, కుమారస్వామి, సతీష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉపకరణాల అందజేత



అన్నారంలో ఫౌండేషన్ అధ్యక్షుడు అండెం వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

తుంగతుర్తి : అన్నారం గ్రామంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షుడు అండెం వెంకట్‌రెడ్డి సోమవారం రూ.35వేల విలువ గల విద్యుత్ ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు అండెం వెంకట్‌రెడ్డిని స్థానిక కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ ఆనూక్, రాయుడు, యేసు, సతీష్, రాములు, వెంకన్న, ఆంధ్రయ్య, పోతురాజు పాల్గొన్నారు.